ఆకాశవాణి : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 26.03.2024 సమయం: 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో BRS ఎమ్మెల్సీ కవిత వేసిన మధ్యంతర బెయిల్ పిటీషన్ పై ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఈ కేసులో తాను నిర్దోషిగా బయటకు వస్తానని కవిత ధీమా వ్యక్తం చేశారు.
2. కులాలు, మతాలకతీతంగా ప్రజలు నరేంద్రమోదీ ప్రభుత్వం మళ్లీ రావాలని ఆకాంక్షిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.
3. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఎల్లుండి ఉప ఎన్నిక జరుగుతుంది.
4. రాష్ట్రంలో పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

MLC KAVITHA CASE UP DATE

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తాను నిర్దోషిగా బయటకు వస్తానని భారత రాష్ట్రసమితి ఎమ్మెల్సీ కవిత ధీమా వ్యక్తం చేశారు. గత 10 రోజులుగా ఆమె మద్యం కుంభకోణం కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కస్టడీలో ఉన్నారు. ఈరోజు తో ఆమె కస్టడీ ముగియటంతో అధికారులు కవితను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరుచారు. ఇది మనీలాండరింగ్ కేసు కాదని పొలిటికల్ లాండరింగ్ కేసు అని, కోర్టు హాజరైన కవిత వ్యాఖ్యానించారు. తాను అప్రూవర్ గా మారే ప్రసక్తే లేదని.... స్వచ్ఛంగా బయటకు వస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కాగా కవితకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆమె తరఫు న్యాయవాదులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. కవిత పిటిషన్ పై సమాధానం ఇచ్చేందుకు సమయం ఇవ్వాలని ఈడీ కోరగా... ఇరువైపులా వాదనలు విన్న రౌస్ అవెన్యూ న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. కాగా కవితను వచ్చే నెల 9వ తేదీ వరకు జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించారు. మధ్యంతర బెయిల్ పై వాదనలను న్యాయస్థానం వచ్చే నెల 1వ తేదీన వింటుంది.

SDP /NE

KISHAN REDDY BASTI PARYATANA

త్వరలో జరిగే లోక్ సభ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ 400 స్దానాల్లో గెలుస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.బస్తీ పర్యటన కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ రోజు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో పర్యటించారు. హైదరాబాద్ నల్లకుంట డివిజన్ లోని సత్యా నగర్, రత్నా నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .... సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో త్వరలోనే ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తానని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోనే దేశం, పిల్లల భవిష్యత్తు భద్రంగా ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు. కులాలు, మతాలకతీతంగా ప్రజలు నరేంద్రమోదీ ప్రభుత్వం మళ్లీ రావాలని ఆకాంక్షిస్తున్నారని కిషన్ రెడ్డి చెప్పారు. అనంతరం ఆయన పర్యటన జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం వెంకటగిరి, శ్రీనగర్ కాలనీ లో కొనసాగింది. కాలనీలోని పలు అపార్ట్మెంట్ లో కిషన్ రెడ్డి సందర్శించి అపార్ట్మెంట్ వాసులతో మాట్లాడారు.

MSM / SDP NE

NKRNL MLC ELECTION

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఎల్లుండి ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఇంతకు ముందు ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఈ స్థానానికి ఎన్నికల సంఘం ఉప ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపడుతోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 10 పోలింగ్ కేంద్రాలుండగా మొత్తం 14 వందల 39 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మహబూబ్‌నగర్ లో అత్యధికంగా 285 ఓట్లు ఉండగా కొడంగల్ లో అత్యల్పంగా 56 ఓట్లు ఉన్నాయి. ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, కౌన్సిలర్లతోపాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు సైతం ఈ ఎన్నికల్లో ఓట్లు వేయనున్నారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి అత్యధిక మంది ఎన్నిక కాగా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అనంతరం పలువురు బిఆర్ఎస్ ఎంపీటీసీలు, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో ఎల్లుండి జరిగే ఎన్నికల్లో ఓట్లు ఎవరికి అనుకూలంగా పడతాయోనని ఆందోళన నెలకొంది. కాగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి మన్నె జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నుంచి నవీన్ రెడ్డి పోటీ చేస్తున్నారు.

PTC NKRNL

SRD PONNAM PRABHAKAR

రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం అమలుతో నిర్వీర్యమైన ఆర్టీసీకి పూర్వ వైభవం తీసుకొచ్చామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆయన నిన్న సంగా రెడ్డి జిల్లా జహీరాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీలోకి త్వరలో 200 కొత్త బస్సులు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. లోక్ సభ ఎన్నికల అనంతరం ఆర్టీసీలో 3 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మంత్రి తెలిపారు. ఢిల్లీ మద్యం కుంభ కోణం కేసులో కవిత అరెస్టు భారతీయ జనతా పార్టీ , భారత రాష్ట్ర సమితి ల రాజకీయ ఎత్తుగడే అని మంత్రి ఎద్దేవా చేశారు.

PTC SRD

MALLU RAVI

నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యుని గా తనను గెలిపిస్తే పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్ట్ కు జాతీయ హోదా కోసం కృషి చేస్తానని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మల్లురవి చెప్పారు. ఆయన నిన్న జడ్చర్లలో విలేకరులతో మాట్లాడుతూ పాలమూరు–రంగారెడ్డికి జాతీయ

హోదాతో పాటు జిల్లాలో భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి ప్రాజెక్టుల్లో మిగిలిన 10శాతం పనులను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.

DESK

NLG VOTER AVAGAHANA

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం మనదే అని, కుల, మత, లింగభేదం తేడా లేకుండా రాజ్యాంగం అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించిందని నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు నల్గొండలో నైతిక ఓటింగ్ పై నాగార్జున కళాశాల మైదానం నుండి స్థానిక గడియారం సెంటర్ వరకు నిర్వహించిన 5 కే రన్ ను కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. అందరూ ఓటు వేయాలనే ఉద్దేశ్యంతో ఈ ఎన్నికలలో 85 సంవత్సరాలు నిండిన ఓటర్లకు, దివ్యాంగ ఓటర్లకు హోమ్ ఓటింగ్ సదుపాయం కల్పించిందని, హోమ్ ఓటింగ్ వేయాలనుకునే ఓటర్లు ఫామ్- 12 డి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, లేదా సాక్ష్యం యాప్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ఆమె వివరించారు.

PTC NLG

WGL SUMMER HOT

రాష్ట్రంలో పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. వరంగల్ జిల్లా వ్యాప్తంగానూ ఎండలు మండుతున్నాయి. మార్చి నెలలోనే ఎండలు మండుతున్న క్రమంలో వాతావరణ శాఖ అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. వరంగల్ జిల్లాలో ఈరోజు 36 డిగ్రీల నుండి 39 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని, రాత్రి 26 డిగ్రీల నుండి 31 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత ఉంటుందని వరంగల్ జిల్లా ప్రణాళిక అధికారి జీవరత్నం వెల్లడించారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

PTC WGL

ADB SUMMER HOT

ఆదిలాబాద్ జిల్లాలో ఉష్ణోగ్రతలు రోజు రోజూకూ పెరుగుతున్నాయి. గడిచిన నాలుగైదు రోజుల నుండి 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాయంత్రం పూట చిరుజల్లులు కురుస్తున్నాయి. మారిన వాతావరణంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆదిలాబాద్

జిల్లా ఆర్లీ టి లో 40.7 డిగ్రీలు, చెప్రాల 40.4, సాత్నాల 40.2, ఆదిలాబాద్ అర్బన్ లో 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమొదయ్యాయి. మార్చి నుంచే 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

PTC ADB

HYD DRUGS SEIZED

గోవా నుంచి హైదరబాద్ కు డ్రగ్స్ తీసుకు వచ్చి విక్రయిస్తున్న ముఠాను పంజాగుట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి డ్రగ్స్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముంబాయికి చెందిన రోమి, పాలస్తీనాకు చెందిన సయీద్‌ను మరోక వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద 10 గ్రాముల డ్రగ్స్ 109 గ్రాముల గంజాయి, రెండు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల ఫోన్ లిస్ట్ లో 14 మంది స్మగ్లర్లు, హైదరాబాద్‌కి చెందిన 31 మంది వినియోగదారులు ఉన్నారు. సయీద్ అనే వ్యక్తి స్టూడెంట్ వీసా పై ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్నాడు. అతని ఆర్డర్ మేరకు గోవాలోని క్రిస్ నుంచి కొనుగోలు చేసి రోమీ అందిస్తున్నట్టు పోలీసుల విచారణలో తేలింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

DESK

RJ SRCL VEMULAVADA

దక్షిణ కాశీగా పేరొందిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో నిర్వహిస్తున్న త్రిరాత్రి ఉత్సవాలు నిన్న రాత్రి ముగిసాయి. శివకల్యాణ మహోత్సవాలకు ముందుగా మూడు రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా రాజరాజేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఉత్సవ మూర్తులను కల్యాణ మండపం ఊయలలో ఉంచి డోలోత్సవం నిర్వహించారు. ఆలయ ఆస్థానాచార్యులు అప్పాల భీమాశంకర్, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

PTC RJSRCL

KMR RESIDENTIAL COLLEGE

కామారెడ్డి జిల్లా బాన్సువాడ బోర్లం రోడ్డులోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల రెసిడెన్షి యల్ విద్యాలయంలో ప్రవేశాలకోసం దరఖాస్తు చేసుకోవాలని, విద్యాలయం ప్రిన్సిపల్ ధనలక్ష్మి సూచించారు. ఐదో తర గతిలో 80 సీట్లకుగానూ 60 సీట్లు మైనారిటీ లకు, 20 సీట్లు నాన్ మైనారిటీలకు కేటాయించారని పేర్కొన్నారు. అలాగే ఇంట ర్మీడియట్ మొదటి

సంవత్సరం ఎంపీసీ, బైపీపీలో 40 చొప్పున సీట్లు ఉన్నాయని తెలిపారు. ఇం దులో 30 సీట్లు మైనారిటీలకు, 10 సీట్లు నాన్ మైనారిటీలకు రిజర్వ్ చేశారని పేర్కొన్నారు. ఆసక్తిగలవారు ఈనెలాఖరులోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు 7331170814, లేదా 8333860782 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

PTC RJSRCL

WNP HARTY CULTURE

కూరగాయలు, పూల.... పండ్ల తోటలు,నర్సరీలపెంపకం, యాజమాన్య పద్ధతులపై రేపటి నుంచి 6 రోజుల పాటు వనపర్తి జిల్లా మదనాపురం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గ్రామీణ నిరుద్యోగ యువత ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి కృషి విజ్ఞాన కేంద్రం, ఉద్యాన నిపుణులు సురేష్ కుమార్ కోరారు.

PTC WNP